# అభివృద్ధిపై చర్చించి ఓటేయండి

- కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డితో కలిసి ప్రచారం



నార్కట్‌పల్లి : చిన్న తుమ్మలగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పక్కన జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నకిరేకల్, నవంబర్ 22 : గ్రామాల్లో జరిగిన అభివృద్ధిపై ప్రతి గ్రామంలో రచ్చబండ వద్ద చర్చించిన తర్వాతనే తమకు ఓటు వేయాల ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్‌ఎస్ నకిరేకల్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 1, 3, వార్డుల్లో బుధవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, నలగాటి ప్రసన్నరాజ్‌తో కలిసి వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నకిరేకల్‌లో జరిగిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా చూపిస్తూ, మ్యానిఫెస్టో అంశాలను వివరించారు. నమూనా బ్యాలెట్ పేపర్‌లో కారు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ వచ్చిన తరువాత నకిరేకల్ నియోజకవర్గంలో వార్ వన్‌సైడే ఉంటుందని భావించి పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు.నియోజకవర్గం లో రోజురోజుకు బీఆర్‌ఎస్ గ్రాఫ్ పెరుగుతుందని, సీఎం కేసీఆర్ అభిమానమే కారణమన్నారు. నకిరేకల్ పట్టణంలోని 20 వార్డుల్లో దాదాపు రూ.20 కోట్లతో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. దాదాపు రూ.135 కోట్లతో నకిరేకల్‌ను నల్లగొండ పట్టణ తరహాలో తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ నిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, నలగాటి ప్రసన్నరాజ్, చింతల సోమన్న మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ ఉమారాణీకృష్ణమూర్తి, సీనియర్ నాయకులు చెరుకు లక్ష్మీసుధాకర్, పెండెం సదానం దం, సోమ యాదగిరి, రావిరాల మల్లయ్య, నోముల విజయ్‌కుమార్, కౌన్సిలర్లు కం దాల భిక్షంరెడ్డి, రాచకొండ సునీల్, చింతా స్వాతీత్రిమూర్తులు, కొండ శ్రీను, చౌగోని లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీలు గుర్రం గణేశ్, రాచకొండ వెంకన్న, దైద పరమేశ్, యాళ్ల ప్రసాద్, పెండెం సంతోష్, బూత్కూరి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## నకిరేకల్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండే

నార్కట్‌పల్లి : ఎవరెన్నీ కుట్రలు పన్నిన నకిరేకల్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండేనని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని చిప్పలపల్లి, అక్కెనపల్లి, చిన్నతుమ్మలగూడెం గ్రామాల్లో జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డితో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. కోలాటాలు, డప్పు చప్పుళ్లతో ప్రతి ఇంటికీ తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. గ్రామస్తులు ఆయనకు పూలమాలతో సత్కరించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని తెలిపారు. కుల,మతాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందించామన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి ఓటర్లు మోస పోవద్దన్నారు. కోమటిరెడ్డి సోదరులు బీఆర్‌ఎస్ నాయకులను తొక్కుకుంటూ వెళ్తాననడం డబ్బు అహంకారంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. నల్లగొండ, మునుగోడులలో కోమటిరెడ్డి సోదరులు ఓడిపోవడం ఖాయమన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : అక్కెనపల్లి రోడ్ షోలో పాల్గొన్న ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు

## బీఆర్‌ఎస్ విజయం ఖాయం

- బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి



శాలిగౌరారం : తిరుమలరాయినిగూడెంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

శాలిగౌరారం, నవంబర్ 22 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయం ఖాయం అని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపును కోరుతూ మండలంలోని తిరుమలరాయినిగూడెం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా గడప గడపకూ వెళ్లి బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌కు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌర వీరయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పడాల సత్తయ్య, పడాల అంతయ్య, వడ్లకొండ బిక్షం, సయ్యద్ యూసూబ్, చింతకాయల అంజయ్య, వాడపల్లి శంకర్, బండారు లింగయ్య, బొల్లెపెల్లి సైదులు, సురేశ్, వాడపల్లి సైదులు, కూరం వెంకన్న, వాడపల్లి జగన్, కొండ రమేశ్, చిలుకూరి నాగరాజు, యాదగిరి పాల్గొన్నారు.



కొమ్మాయిగూడెంలో పొలం దున్నతున్న రైతును ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## ఎమ్మెల్యే చిరుమర్తిని మరోసారి దీవించండి

రామన్నపేట, నవంబర్ 22 : బీఆర్‌ఎస్ నకిరేకల్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కారు గుర్తుపై ఓటు వేసి మరోసారి దీవించాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు.మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ ప్రచారం చేశారు. కొమ్మాయిగూడెంలో పొలం దున్నతున్న రైతు వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బుర్రి శ్రీశైలం, ఉపసర్పంచ్ బెల్లి అంజయ్య, గురిజాల రాంరెడ్డి, బాలగోని గణేశ్, మోటె రవీందర్, వార్డు సభ్యులు విజయలక్ష్మి, అయిలయ్య, వీరమల్ల రమేశ్, మోటె నరేశ్, రేపాక రమేశ్, అంబాల అశోక్, కల్లూరి శివ, బొడ్డు లింగయ్య, కొండ గడప చింటూ, కిరణ్, లింగస్వామి, జెల్లెల మత్స్యగిరి పాల్గొన్నారు.

## 300 మంది బీఆర్‌ఎస్‌లో చేరిక

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని 15,16 వార్డుకు చెందిన 300 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ 16 వార్డు అధ్యక్షుడు అనుముల సైదులు, విశ్వబ్రాహ్మణ సంఘానికి చెందిన 80 కుటుంబాలు రాంబ్రహ్మాచారి, శ్రీరామోజు వెంకన్నచారి ఆధ్వర్యంలో బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో మేడిపల్లి శ్రీనివాస్, నర్సింగ్ ధనమ్మ, నర్సింగ్ సుగుణమ్మ, బాల్నే సత్యం, పున్న యాదగిరి, ప్రవీణ్, తర్నోజు కృష్ణమాచారి, కొత్తోజు భీష్మాచారి, పగిడోజు ఉపేంద్ర చారి, బసవోజు శ్రీనివాసాచారి ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరికలు కొనసాగు తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీ బడుగల లింగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, నలగాటి ప్రసన్నరాజ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణీకృష్ణమూర్తి, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలువేరు ప్రభాకర్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, కౌన్సిలర్ గర్షకోటి సైదులు, రాచకొండ వెంకన్న, శ్రవణ్, ఎండీ జాఫర్, రావిరాల మల్లయ్య, ముద్దం బాలరాజు పాల్గొన్నారు.



నకిరేకల్ :గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పక్కన ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్‌ఎస్ నాయకుడు చెరుకు సుధాకర్

## బీఆర్‌ఎస్‌లో చేరికలు

చిట్యాల : మండలంలోని వెలిమినేడు, గుండ్రాంపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 300 మంది కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత, కొత్త తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించి సీఎం కేసీఆర్‌కు బహుమానంగా పంపించే బాధ్యత యువతపై ఉందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ వచ్చిన తరువాత నకిరేకల్ నియోజకవర్గంలో వార్ వన్‌సైడే ఉంటుందని భావించి పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరికల పర్వం కొనసాగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందన్నారు.



చిట్యాలలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా ప్రచారం చేసున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

కట్టంగూర్ : నకిరేకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా బుధవారం కట్టంగూర్‌లో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటి నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లి చిరుమర్తి లింగయ్యకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు బొల్లెద్దు యాదయ్య, మేకల రమేశ్, రెడ్డిపల్లి మనోహర్, మేడి రాములు, దాసరి ప్రవీణ్, పొడిచేటి సైదులు పాల్గొన్నారు.

**చిట్యాలలో బీఆర్‌ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం**

చిట్యాల : చిట్యాల మున్సిపాలిటీతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరిగి చిరుమర్తికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. 8వ వార్డు లో కౌన్సిలర్ జిట్ట పద్మాబొందయ్య, కోఆప్షన్ సభ్యుడు జమీరుద్దీన్, జంగయ్య, కమురుద్దీన్, చిన్న లింగయ్య, 3వ వార్డులో మార్కెట్‌కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.